50 శాతం సబ్సిడీపై అపరాల విత్తనాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

రైతులకు 50 శాతం రాయితీపై అపరాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి బలుసు రవి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అపరాల విత్తనాలు ప్రస్తుతం మండలంలో సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు విత్తనాలు మినుములు-140 బస్తాలు, పెసలు-130 బస్తాలు వచ్చాయని అన్నారు. పూర్తి ఖరీదు 50 శాతం సబ్సిడీతో అందజేస్తామన్నారు. కేజీ మినుములు-రూ.70, కేజీ పెసలురూ.- రూ.65 చొప్పున మొత్తం స్టాక్ పెసలు 1500 కేజీలు, మినుములు 200 కేజీలు ఉన్నాయని తెలిపారు. రైతులంతా దాళ్వా వరి చేలు కోసిన అనంతరమే కాకుండా మీ వద్ద ఉన్న కొబ్బరి తోటలతో, ఇతర దిమ్మలు ఖాళీ ప్రదేశాలలో వీటిని సాగు చేసి ఫలసాయం పొందవలసిందిగా కోరుతున్నామని ఆయన అన్నారు.

వరిచేలు ఎండకుండా చూడాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- రెండో రోజు ప్రజా చైతన్య యాత్ర

ప్రజాశక్తి - అమలాపురం, అమలాపురం రూరల్

వరి చేలు ఎండకుండా ప్రభుత్వం, అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా 2వ రోజు బుధవారం అమలాపురం పట్టణం వడ్డిగూడెం, కామనగరువు బడుగు వారి పేట, వన్నె చింతలపూడి అంబేద్కర్ నగర్, తాండవపల్లి తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ యాత్రలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి .శ్రీనివాసరావుతో పాటు సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి .బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. రోజురోజుకు నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు, కరెంట్ బిల్లులు విపరీతంగా పెరిగిపోతున్నాయన్నారు. పేదల ఆదాయం మాత్రం పెరగట్లేదన్నారు. సమస్యలపై అధికారులను, రాజకీయ నాయకులను నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాజకీయ నాయకులు అమలు కానీ హామీలు ఇవ్వడం తప్ప అమలును విస్మరిస్తున్నారన్నారు. ఎన్నికలు అయ్యాక ముఖం చాటేయడం సర్వసాధారణం అయిపోయిందన్నారు. ప్రజల తరఫున సిపిఎం మాత్రమే పోరాడుతుందని గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్వహించాలని ప్రజాప్రతినిధులు శాసనసభ్యులకు జవాబుదారీ చట్టం రూపొందించి అమలు చేయాలని శ్రీనివాసరావు అన్నారు.

అమలాపురం పట్టణం స్థానిక వడ్డీగూడెంలోని వసతి గహాలను శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను అడిగి వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. వసతి గహాల్లో యుటిజింగ్ సమస్య అధికంగా ఉందని ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపారు. అలాగే విద్యార్థులకు సన్న బియ్యం సరఫరా చేయాలని ప్రస్తుతం సరఫరా చేస్తున్న బియ్యంతో వండిన అన్నం తినలేక పోతున్నామని విద్యార్థులు తెలిపారు. అలాగే ప్రస్తుతం ఉన్న హాస్టల్ భవనానికి అదనపు గదులు నిర్మించాలని వారు కోరారు.అమలాపురం మండలం తాండవపల్లిలో ఉన్న ఉపాధి హామీ కూలీలతో శ్రీనివాసరావు మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పని రోజులు పెంచాలని వేతన బకాయిలు లేకుండా చేయాలని పెరిగిన నిత్యావసర రేట్ల మేరకు రోజువారి కూలి పెంచాలని ఈ సందర్భంగా కూలీలు కోరారు. అలాగే స్థానికంగా తాగునీటి సమస్య అధికంగా ఉందని వారు అన్నారు. వేసవికాలం దశ్య ఉపాధి పథకం పని ప్రదేశాల్లో టెంట్లు మంచినీళ్ల ఏర్పాటు చేయాలని వారు కోరారు.

తాండపల్లి గ్రామంలో సాగునీరు అందక తమ పంట పొలాలు ఎండిపోయాయని రైతులు శ్రీనివాసరావు దష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డి ఈ ఈ తో మాట్లాడగా వెంటనే పంట పొలాలకు నీరు వెళ్లే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజాసమస్యలు వెలికి తీసేందుకే ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని యాత్రలో తమ దష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు టి.నాగ వరలక్ష్మి , ఎన్.బలరాం, జి.దుర్గాప్రసాద్, సిపిఎం పార్టీ నాయకులు పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామమూర్తి, కే. గోపాల్, జి. సిద్ధార్థ,ఎస్ఎఫ్ఐ నాయకులు కె. ప్రణీత్ సాయి, చైతన్య, అశోక్, ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమలాపురం మండలం పలు గ్రామాలలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు

స్వయంగా ఇరిగేషన్ మంత్రితో మాట్లాడిన శ్రీనివాసరావు

ప్రజా చైతన్య సైకిల్ యాత్రలో భాగంగా బుధవారం అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి, తాండవపల్లి గ్రామాల్లో పర్యటన సందర్భంగా తమ పొలాలకు సాగునీరు అందక వరిచేలు ఎండిపోతున్నాయని స్థానిక రైతులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన శ్రీనివాసరావు ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో ఫోన్లో మాట్లాడారు. స్థానిక పరిస్థితిని మంత్రికి వివరించిన శ్రీనివాసరావు రైతులకు సాగునీరు అందేలా అధికారులను ఆదేశించాలని మంత్రిని కోరారు. అలాగే స్థానిక ఇరిగేషన్ డిఇతో కూడా సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. దీంతో సంబంధిత ఇరిగేషన్ అధికారులు బుధవారం సాయంత్రం వన్నె చింతలపూడి, తాండవపల్లి గ్రామాలలో పరిశీలించి వెంటనే సాగు నీరు వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా కాలువ నీరు నిలుపుదల చేసే సమయం కూడా మరొక వారం పొడిగించాలని ఇరిగేషన్ అధికారులను శ్రీనివాసరావు కోరారు. సిపిఎం ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజా చైతన్య సైకిల్ యాత్రలో భాగంగా మొదటి రోజు పలు సమస్యలు వెలికి తీసి ఆయా అధికారులతో మాట్లాడి పరిష్కారం దిశగా కృషి చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు రెండో రోజు రైతుల సాగునీటి సమస్య పరిష్కారం దిశగా అడుగులు పడటంతో రైతులు తమ ఆనందం వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు తమ ఓటు హక్కుతో గద్దెనెక్కుతున్నారే గాని తమ సమస్యలు పట్టించుకునే నాథుడే లేరని వారి సందర్భంగా వాపోయారు. సిపిఎం సైకిల్ యాత్రలో తమ సమస్య పరిష్కారం కావడం పట్ల రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

తాండవపల్లి లో ఎండిపోయిన వరిచేలను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు

ధాన్యం సేకరణకు చర్యలు చేపట్టాలి

జెసి టి.నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ప్రస్తుత రబీ సీజన్లో ధాన్యం సేకరణకు చర్యలు చేపట్టాలని జెసి టి.నిషాంతి అధికారులను, , మిల్లర్లను కోరారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో రబీ సీజన్లో ధాన్యం సేకరణ ప్రక్రియ సన్నద్ధతపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ప్రయోజనాలే లక్ష్యంగా కార్యాచరణ ఉండాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ధాన్యం సేకరణ ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని ఆదేవిధంగా రబీ సీజన్ ధాన్యం కొనుగోలుకు పటిష్ట ప్రణాళికతో సన్నద్ధంగా వుండాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఈ-పంట నమోదు ఆధారంగా చూస్తే రబీలో 1,64,854 ఎకరాలలో వరి పంట సాగు చేయడం జరిగిందని, 6,17,000 మెట్రిక్ టన్నుల మేర ధాన్యం ఉత్పత్తి అయ్యే అవకాశముందని తెలిపారు. ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన 404 రైతు సేవ కేంద్రాలలోని కొనుగోలు కేంద్రాలలో అమ్మి మద్దతు ధర పొందాలని ప్రచారం గావించాలన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తెలుసుకొని పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. మిల్లుల సామర్ధ్యాలను ముందుగానే తనిఖీ ద్వారా అంచనా వేయాలన్నారు. ధరల స్థిరీకరణకు చర్యలపై వివిధ శాఖల అధికారులతో డిఎస్ఓ ఎ.ఉదయ భాస్కర్ సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బోసు బాబు, డిసిఒఎస్ మురళీకృష్ణ, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ బాల సరస్వతి, ఏడి మార్కెటింగ్ విశాలాక్షి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ నాగలక్ష్మి, తూనికలు కొలతలు కంట్రోలర్ రాజేష్, రవాణా వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి

ఆక్వా సాగుకు అనుమతులు ఇవ్వొద్దు

సన్నవిల్లి గ్రామస్తుల డిమాండ్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

తమ గ్రామంలో ఆక్వా సాగు వల్ల ఇప్పటికే తీరని నష్టం జరిగిందని ఇకపై గ్రామంలో ఆక్వా సాగుకు అనుమతులు ఇవ్వవద్దని సన్నవిల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు. బుధవారం సన్నవిల్లి పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ చిక్కం పెదబాబు అధ్యక్షతన ఎఫ్డిఒ హేమానంద్ కుమార్ ఆక్వా సాగు అనుమతులపై గ్రామ సభ నిర్వహించారు. గతంలో గ్రామంలోని సుమారు 90 ఎకరాలను ఆక్వా చెరువులుగా మార్చి రొయ్యల సాగు చేపట్టారు. భూగర్భ జలాలతో పాటు వాతావరణం కాలుష్యం అయ్యి రోగాల బారిన పడుతున్నామంటూ గ్రామస్తులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆక్వా సాగు నిలుపుదల చేయాలంటూ ఉత్తర్వులు జారీ చేసింది. అప్పటినుంచి ఆక్వా సాగుకు దూరంగా ఉన్న రైతులు గ్రామసభకు వచ్చి తమకు సాగుకు అనుమతులు ఇవ్వాలని అధికారులను కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కోర్టు పరిధిలో ఉన్న ఆక్వా సాగు విషయంలో సాగుకు అనుమతులు ఇవ్వవద్దు అంటూ మహిళలు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు .ఒక దశలో ఆక్వా సాగు రైతులకు, గ్రామస్తులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటు చేసుకుంది.తమ గ్రామంలో ఆక్వా సాగును అనుమతించమంటూ గ్రామస్తులు ప్లకార్డులతో నినాదాలు చేశారు. గ్రామస్తుల వ్యతిరేకతతో గ్రామ సభను అధికారులు ముగించారు.

ఆక్వా సాగు నష్టాలను అధికారులకు వివరిస్తున్న మహిళలు

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు

ప్రజాశక్తి-రాజోలు

వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టామని రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ అన్నారు. బుధవారం శివకోడు, రాజోలు, పొదలాడ, బి.సావరం, కడలిలో ఆరు ఓవర్ హెడ్ ట్యాంకులను ఎంఎల్ఎ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ రాజోలు నియోజకవర్గంలో మంచినీటి ఎద్దడి లేకూండా చర్యలు తీసుకున్నామన్నారు. ప్రతీ ఇంటికి మంచినీటి సరఫరాలో భాగంగా ఆరు ఓవర్ హెడ్ ట్యాంక్లు ప్రారంభించామని అన్నారు. 60 గ్రామ పంచాయతీలో భూగర్భ జలాలు ఉప్పుమయం అవడం వల్ల తాగునిటీ సమస్యలు అధికమైనాయని అన్నారు. కరెంట్ సరఫరా ఉంటేనే నీటి సరఫరా జరుగుతుందన్నారు. దీనికి రాజోలు నియోజకవర్గ వ్యాప్తంగా 260 ట్రాన్స్ఫార్మర్లు అవసరమన్నారు. వేసవిలో అవసరం అయిన చోట ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి లో ఓల్టేజ్ లేకుండా పిటిఆర్ కెపాసిటీ పెంచడానికి చర్యలు చేపట్టామన్నారు. సబ్ స్టేషన్ల వల్ల లో ఓల్టేజ్ నిర్మూలించగలమన్నారు. ఇందులో భాగంగానే రెండు కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేశామన్నారు. తాగునీటి సమస్యకై రానున్న రోజుల్లో రూ.1650 కోట్లతో ధవళేశ్వరం నుంచి డైరక్ట్ పైప్ లైన్ సుమారు 90 కిలోమీటర్ల పైప్లైన్కు ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు. అది పూర్తి అయితే రాజోలు నియోజకవర్గం సశ్యశామలం అవుతుంది.రాజోలు నియోజక వర్గాన్ని మోడల్ నియోజక వర్గంగా తీర్చిదిద్దేలా కృషి చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్, డిసి ఛైర్మన్ పినిశెట్టి బుజ్జి, శివకోడు సర్పంచ్ నక్కా రామారావు, జనసేన సినియర్ నాయకులు దిరిశాల బాలాజీ, చాగంటి స్వామి పలువురు పాల్గొన్నారు.

ఓవర్హెడ్ ట్యాంక్ను ప్రారంభిస్తున్న రాజోలు ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

ఎంపిపి పదవి శెట్టిబలిజలకే కేటాయించాలి

నేడు ఎంపిపి ఎన్నిక

ప్రజాశక్తి - కాట్రేనికోన

ఎంపిపి పదవి శెట్టిబలిజలకు సామాజిక వర్గానికి కేటాయించాలని వారు కోరుతున్నారు. నేడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎన్నిక నిర్వహించనున్నారు. ఇప్పటివరకు ఎంపిపిగా బాధ్యతలు నిర్వహించిన పాలెపు లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. తాత్కాలిక ఎంపిపిగా కందికుప్ప ఎంపిటిసి, వైస్ ఎంపిపి ఏడిది అరుణ బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 27న ఎంపిపి ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ పదవి శెట్టిబలిజ సామాజిక వర్గానికి కేటాయించాలని ఆ పార్టీ నాయకులు కోరుకుంటున్నారు. ఇదే విషయమై బుధవారం కాట్రేనికోనలోని సంసాని నాగేశ్వరరావు నివాసం వద్ద సమావేశం ఏర్పాటు చేసి చర్చించారు. సుమారు మూడున్నర సంవత్సరాలు మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన పాలెపు లక్ష్మి చేయడంతో పాటు ఆమె మృతి చెందడంతో ఖాళీ అయిన మిగిలిన సమయం తమకు కేటాయించాలని శెట్టి బలిజలు పట్టుబడు తున్నారు. . ఇదే విషయమై మాజీ ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్తో మంతనాలు చేసినప్పటికీ ఫలితం లేదని ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. పొన్నాడ మాత్రం పల్లం గ్రామానికి చెందిన ఎంపిటిసి సభ్యురాలు కోలాటి సత్యవతికి కట్టబెట్టాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. శెట్టిబలిజ వర్గానికి ఇస్తే పల్లంకురు ఎంపిటిసి సభ్యురాలు మట్టపర్తి గంగాభవాని కి ఇవ్వాలని సదరు వర్గం కోరుకుంటున్నారు. గతంలో రెండుసార్లు ఎంఎల్ఎ గెలిచిన పొన్నాడకు శెట్టిబలిజ సామాజిక వర్గీయులే అధిక సంఖ్యలో మద్దతు తెలిపి ఆయన విజయానికి కృషి చేశారని నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికైనా మాజీ ఎంఎల్ఎ పొన్నాడ పునరాలోచన చేసి శెట్టిబలిజలకు ఎంపిపి పదవి కట్టబెట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో కూటమి నాయకులు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. కాట్రేనికోన మండలంలో మొత్తం 21 మంది ఎంపిటిసిలు ఉన్నారు. ఒకరు రాజీనామా చేశారు. ఎంపిపి ఇటీవల మరణించారు. 16 స్థానాలు వైసిపి చేతిలో ఉన్నాయి. మూడు స్థానాలు టిడిపి చేతిలో ఉన్నాయి. దీంతో వైసిపి ఎంపిటిసిలను రహస్య శిబిరాలకు తరలించి క్యాంపు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి సానబోయిన నాగేశ్వరరావు, సర్పంచులు చొల్లంగి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరరావు, గుత్తుల సత్య నారాయణ నాయకులు సంసాని నాగేశ్వరరావు, కొప్పిశెట్టి వెంకటరమణ, వనచర్ల సత్యం శెట్టి, వాసంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శెట్టిబలిజ నాయకులు

తోటపేట సర్పంచ్గా మంగాజీ ఎన్నిక

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని తోటపేట గ్రామపంచాయతీ సర్పంచ్గా మంగాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ ఇప్పటివరకు పనిచేసిన సర్పంచ్ కోరపు కామరాజు ఇటీవల మృతి చెందారు. దీంతో సర్పంచ్ పదవి ఖాళీ అయింది. దీంతో జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు రాయవరం ఇఒపిఆర్డి ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం గ్రామపంచాయతీ సమావేశం నిర్వహించి మంగాజీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్డి సెలెట్ రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్వి.సుబ్బారావు, తోటపేట గ్రామ కార్యదర్శి రామకృష్ణ, వార్డు సభ్యులు ఇళ్ల సూరిబాబు, కోట వాసు తదితరులు కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఎంపికైన సర్పంచ్ ను వార్డు సభ్యులు పూలమాలలతో సత్కరిం చారు.



మంగాజీని సత్కరించిన వార్డు సభ్యులు

బాలబాలాజీ హుండీల ఆదాయం రూ.18.90 లక్షలు

ప్రజాశక్తి - మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ దేవస్థానం హుండీల ఆదాయం 36 రోజులకు రూ.18,90,148 లు సమకూరిందని ఆలయ సహాయ కమిషనర్ ఎం.సత్యనారాయణ రాజు తెలిపారు అమలాపురం గ్రూపు టు కార్యనిర్వహణాధికారి ఆర్ శ్రీనివాస్ పర్యవేక్షణలో బుధవారం హుండీల లెక్కింపు నిర్వహించ చారు. ప్రధాన హుండీల ఆదాయం రూ.18,77,053 కాగా, అన్న ప్రసాదం హుండీ ఆదాయం రూ.17,095 వచ్చిందని అన్నారు. 8.200 గ్రాముల బంగారం, 13 గ్రాముల వెండి సమకూరిందని అన్నారు. ఈ లెక్కింపులో ఆలయ ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, అర్చక బృందం, సానికులు, బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగులు పాల్గొన్నారు.

భౌతికశాస్త్రం పరీక్షకు119 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - ముమ్మిడివరం

జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న పదో తరగతి పరీక్షల్లో భాగంగా భౌతిక శాస్త్రం పరీక్షకు 119 మంది గైర్హాజరు అయినట్లు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ షేక్ సలీం బాషా బుధవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 110 కేంద్రాల్లో రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులు 19132 మందికి గాను 19013 మంది హాజరయ్యారన్నారు. అలాగే ముమ్మిడివరం మండలంలో రెగ్యులర్, ప్రయివేటు విద్యార్థులు 753 మందికి 751 మంది హాజరు కాగా ఇద్దరు గైర్హాజరైనట్లు సంబంధిత విద్యాశాఖాధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 24 కేంద్రాల్లో తనిఖీలు చేపట్టగా డిఇఒ ఒక చోట, డివైఇఒ 5 చోట్ల, ఎసి 2 చోట్ల, ఫ్లయింగ్ స్క్వాడ్ 7 చోట్ల, ఎంఇఒలు 9 చోట్ల తనిఖీలు నిర్వహించినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ఎంఎంసి ఛైర్మన్గా అవకాశం కల్పించాలని వినతి

ప్రజాశక్తి - అంబాజీపేట

స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్గా అవకాశం కల్పించాలని రాష్ట్ర ఎస్సి సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి, సీనియర్ టిడిపి నాయకులు పెదపూడి శ్రీనివాసరావు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు విన్నవించారు. బుధవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలో పల్లా శ్రీనివాసరావును పెదపూడి శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన అంబాజీ పేట ఎఎంసి ఛైర్మన్ అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. టిడిపి వ్యవస్థాపకం నుంచి ఎంఎల్ఎ టిక్కెట్ ఆశిస్తూ దరఖాస్తు చేశానన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుకు శాలువా కప్పి సత్కరించారు. ఆయన వెంట దొమ్మేటి ప్రభాకరరావు, పెచ్చెట్టి శివ సత్య హరిబాబు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాను కలిసిన పెదపూడి

నవోదయకు గుత్తెనదీవి విద్యార్థిని ఎంపిక

ప్రజాశక్తి - ఐ.పోలవరం

గుత్తెనదీవి సాయి రామ్ విద్యానికేతన్ హైస్కూల్ నుంచి పుట్టపర్తి పద్మ పెద్దాపురం నవోదయ విద్యాలయకు ఎంపికైనట్లు స్కూల్ కరస్పాం డెంట్ సలాది శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 18న 2025లో జవహర్ నవోదయ విద్యాలయ పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ పరీక్షల్లో ఎంపికైన విద్యార్థులకు ఆరవ తరగతి నుండి ఇంటర్ వరకు ఉచిత విద్యను అందిస్తారని అన్నారు. ఎంపికైన విద్యార్థినిని ప్రిన్సిపల్ మాగాపు సీతారత్నం, ఉపాధ్యాయులు నాటి ధనరాజు, బొమ్మిడి నాగేంద్రవర్మ, బి.శారద, డి.దుర్గా తదితరులు అభినందించారు.

విద్యార్థిని పద్మను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

31 వరకూ క్లెయిమ్ల స్వీకరణకు గడువు పెంపు

ప్రజాశక్తి - అమలాపురం

అసంఘటిత కార్మికుల జాతీయ డేటాబేస్ ఈ శ్రమ పోర్టల్లోని ఎక్స్ గ్రేషియా క్లెయిమ్ సెటిల్ మెంట్ సమయాన్ని జిల్లా మెజిస్ట్రేట్లు ఆమోదించిన క్లెయిమ్లను స్వీకరించడానికి ఈనెల 31 వరకు గడువును పొడిగించినట్లు కేంద్ర ఉపాధి కార్మిక శాఖ ప్రకటించిందని జిల్లా కార్మిక శాఖ సహాయ కమిషనర్ టి.నాగలక్ష్మి బుధవారం ఒక ప్రకట నలోతెలిపారు. క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియ యొక్క అన్ని ఇతర నిబంధనలు షరతులు మారవని ఆమె తెలిపారు. ఈ-శ్రమ పోర్టల్ యొక్క ఎక్స్-గ్రేషియా మాడ్యూల్ పై క్లెయిమ్లను ప్రాసెస్ చేయడానికి ఈనెల 31 వరకు గడువును పొడిగించిందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియో గపరుచు కోవాలన్నారు.

కార్టూ'నిజం'



ప్రజలను బిచ్చగాళ్లను చేయొద్దు

ఆక్వా జోన్పై గ్రామ సభలు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని ఉచ్చిలి, వెలిచేరు, వసంత వాడ, వద్దిపదు గ్రామాలలో బుధవారం ఆయా గ్రామ సర్పంచుల అధ్యక్షతన ఆక్వా జోన్పై గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎం.భాను మాట్లాడుతూ మండలంలోని 17 గ్రామాలలో అనుమతి ఉన్న ఆక్వా జోన్లు, అనుమతి లేని ఆక్వా జోన్లను గుర్తించడం కోసమే ఈ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలో ఆక్వా జోన్ సంబంధిత సమస్యలను పరిష్కరించుటకు, తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామ సభల ద్వారా ఆక్వా జోన్ల సమాచారాన్ని ఉన్నతాధికారులకు నివేదించుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వెలిచేరులో ఆక్వా జోన్లపై గ్రామసభ

ఆస్తి పన్ను బకాయిదారులకు రాయితీ

ప్రజాశక్తి - మండపేట

పట్టణంలోని ఆస్తిపన్ను బకాయి దారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఊరట కల్పించింది. వారు బకాయి మొత్తాన్ని పూర్తిగా చెల్లిస్తే, 50 శాతం వడ్డీ రాయితీ లభించనుందని మునిసిపల్ కమిషనర్ టివి.రంగారావు తెలిపారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటిపన్ను ఖాళీ స్థల పన్నుల బకాయిలను ఏకకాలంలో చెల్లించిన వారికి ఈ ప్రయోజనం వర్తిస్తుందని పేర్కొన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్ను బకాయి లను త్వరగా చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సదుపాయం ఈ నెల 31వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని మునిసిపల్ కమిషనం స్పష్టం చేశారు.

పాఠశాలకు బెంచీలు, ఆర్ఓ ప్లాంట్ అందజేత

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మండలంలోని మెర్లపాలెం శివారు వాసంశెట్టి వారి పాలెం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలకు బుధవారం రావులపాలెం ఐడిబిఐ బ్యాంకు మేనేజ్మెంట్ రూ.60 వేల విలువైన స్కూల్ బెంచీలను, రూ.15 వేల విలువైన ఆర్ఓ మినరల్స్ ప్లాంట్ ను పాఠశాలకు అందజేశారు . ఈ సందర్భంగా రావులపాలెం ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ రమేష్ను, అదేవిధంగా ఆత్రేయపురం మండలం ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ ప్రణయ్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు గూడపాటి మాణిక్యాలరావు, సహోపాధ్యాయులు ఎస్విఎస్ రవికుమార్, గ్రామస్తులు వాసంశెట్టి నాగేశ్వరరావు, వాసంశెట్టి అర్జున్రావు, వాసంశెట్టి సదాశివమ్, వాసంశెట్టి వెంకటరమణ , వాసంశెట్టి ధనలక్ష్మి , కుడిపూడి మోహన్ కష్ణ, వాసంశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

ఐడిబిఐ బ్యాంక్వారు సమకూర్చిన బెంచీలు,ఆర్ఓ ప్లాంట్

నేరాలు ఘోరాలు

గర్భిణి ఆత్మహత్య

ప్రజాశక్తి - తాళ్ళరేవు

మండలంలోని జి.వేమవరం గ్రామానికి చెందిన గర్భిణి మహిళ గండి ప్రవల్లిక (21) బుధవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. యేడాది క్రితం డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం గుత్తినదీవి వేమవరానికి చెందిన ప్రవల్లికకు తాళ్లరేవు మండలం జి.వేమవరానికి చెందిన గండి రాంబాబుతో వివాహం అయ్యింది. ఇటీవల ఆమె గర్భం దాల్చింది. అయితే బుధవారం భర్త ఇంటి వద్దే బాత్ రూమ్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. ఆమెను కాకినాడ ప్రయివేట్ హాస్పటల్‌కి తరలించగా అప్పటికే మతి చెందినట్లు వైద్యులు తెలిపారని ఆయన వివరించారు. ఆమె ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సివుంది. ఘటనాస్థలికి ఎస్ఐ. సత్యనారాయణ చేరుకుని వివరాలు సేకరించారు. మృతురాలు తండ్రి సలాది సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చోరీ కేసుల్లో నిందితుని అరెస్ట్

ప్రజాశక్తి - శంఖవరం

అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు చోరీ కేసుల్లో నిందుతుడిని అరెస్టు చేసినట్లు డిఎస్‌సి శ్రీహరిరాజు తెలిపారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెలలో ఒక ప్రయివేట్ ట్రావెల్ బస్సులో ప్రయాణిస్తున్న మహిళకు చెందిన హ్యాండ్ బ్యాగ్‌లో ఉన్న బంగారాన్ని, కత్తిపూడిలో ఒక ఇంటిలో చోరీ చేసిన ఘటనలో పట్టుకు పోయిన సుమారు.7.20 లక్షలు విలువైన 90 గ్రాముల బంగారంను గుంటూరు జిల్లా దాచేపల్లి గ్రామానికి చెందిన బైసాని సందీప్ నుంచి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై సాంకేతిక ఆధారాలను అనుసరించి నిందుతుడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ సూరిఅప్పారావు, ఎస్ఐ ఎస్.హరిబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో 9 మందికి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని సుంకరపాలెం వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మందికి గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా గంగవరం మండలం సత్యవాడ గ్రామం నుంచి ఉప్పలగుప్తం గ్రామానికి ఓ శుభకార్యానికి ఆటోలో వెళు తుండగా సుంకరపాలెం వద్ద వెనక నుంచి బొలెరో వ్యాన్ ఢీకొనడంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలు ప్రయాణిస్తున్న 9 మంది గాయాలపాలయ్యారు. వీరిలో ఇద్దరు మహిళలకు తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను యానం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేశారు. కోరంగి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కట్నం వేధింపులపై కేసు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

భార్యను అదనపు కట్నం తీసుకురావాలంటూ వేధిస్తున్న భర్త పై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి వివరాలు ప్రకారం మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన అంగర విజయదుర్గకు చాగల్లు మండలం చంద్రవరం గ్రామానికి చెందిన అంగర సతీష్‌తో 2024 ఆగస్టులో వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ.2 లక్షల కట్నం, లాంఛనాలు అందజేశారు. అయితే ఇటీవల కాలంలో సతీష్ చెడు వ్యసనాలకు బానిసై అదనపు కట్నం తీసుకురమ్మని భార్య విజయదుర్గను రోజూ వేధిస్తున్నాడు . భర్త పెట్టే బాధలు భరించలేక పుట్టింటికి వచ్చేసిన ఆమె బుధవారం స్థానిక చేసిన ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్. రాము తెలిపారు.

గోదావరిలో మునిగి యువకుని మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

గౌతమి గోదావరి నదిలో సాన్నానికి దిగి ప్రమాదవశాత్తు మునిగిపోయి ఒక యువకుడు మృతి బుధవారం చెందాడు. పోలీసులు వివరాలు ప్రకారం.. రాజానగరం మండలం కొత్త తుంగపాడు గ్రామానికి చెందిన ఆలపాటి కిషోర్ (19) టెన్త్ వరకు చదువుకుని కూలి పని చేసుకుంటున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం కొత్త తుంగపాడులో బంధువుల ఇంటి వద్దకు ఫంక్షన్‌కి వెళ్లి అక్కడ నుండి తన స్నేహితులతో బొబ్బర్లంక పిచ్చుక లంక వద్ద గౌతమి గోదావరి నది ఇసుకతిన్నెల్లో ఫొటోలు తీసుకోవడానికి వచ్చాడు సాయంత్రం వరకు స్నేహితులతో ఆహ్లాదంగా గడిపిన కిషోర్ స్నేహితులతో గౌతమి గోదావరి నదిలో స్నానానికి దిగాడు. స్నానం చేస్తుండగా కిషోర్ ఊబిలో కూరుకుపోయి మునిగిపోయాడు. స్నేహితులు గాలింపు చర్యలు చేపట్టగా మునిగిపోయిన చోటే మృతి చెంది విగతజీవిగా కనిపించాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఎస్.రాము సంఘటన స్థలానికి చేరుకుని కిషోర్ మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం రాజమహేంద్రవరం ఆస్పత్రికి తరలించారు. తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

యువతి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - గోపాలపురం

ఇంటి నుంచి వెళ్లిన యువతి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ కె.సతీష్ కుమార్ బుధవారం తెలిపారు. మండలంలోని రాజంపాలెం గ్రామానికి చెందిన కొండూబోయిన మమత బుధవారం ఉదయం రాజంపాలెంలో తన ఇంటి వద్ద నుండి తల్లిదండ్రులకు చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అమ్మాయి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

దుర్గారావు మృతదేహం స్వాధీనం

ప్రజాశక్తి - పెరవలి

నర్సాపురం-నిడదవోలు మెయిన్ కాలువలో మంగళవారం దూకి ఆత్మహత్యకు పాల్పడిన ఖండవల్లి గ్రామానికి చెందిన చల్లా దుర్గారావు (38) మృతదేహం బుధవారం స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. కుటుంబ తగాదాల కారణంగా దుర్గారావు ఆత్మహత్యకు పాల్పడినట్టు ఆయన తెలిపారు. బుధవారం రాపాక గ్రామం వద్ద కాలువలో మృతదేహాన్ని గుర్తించినట్టు తెలిపారు.

ప్రవీణ్ మృతితో క్రైస్తవుల ధర్నా

హైవేను దిగ్బంధించేందుకు యత్నం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

క్రైస్తవ బోధకుడు ప్రవీణ్‌కుమార్ పగడాల మృతదేహం పోస్టుమార్టం నేపథ్యంలో బుధవారం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. మంగళవారం తెల్లవారుజామున రాజానగరం మండలం దివాన్‌చెరువు సమీపంలో ప్రవీణ్‌కుమార్ మృతి చెందిన సంఘటన విదితమే. మంగళవారం ఉదయం ఆయన మృతదేహాన్ని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి పోలీసులు తరలించారు. దీంతో ప్రభుత్వాసుపత్రి వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రవీణ్‌కుమార్‌చ మృతిపై దళిత క్రైస్తవులు అనుమానం వ్యక్తం చేశారు. ఆయన మృతికి రోడ్డు ప్రమాదం కారణమా..? లేక ఎవరైనా ఆయనను హత్య చేశారా..? అనే ప్రశ్నలు తలెత్తాయి. హైదరబాద్ నుంచి ఆయన కుటుంబ సభ్యులు బుధవారం ఉదయానికి ప్రభుత్వాసుపత్రికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి వద్దకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున దళిత క్రైస్తవులు చేరుకున్నారు. కెఎ.పాల్, మాజీ ఎంపీ జివి.హర్షకుమార్, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ప్రతాప్‌సిన్హా, స్టీవెన్ సన్, విజయభాస్కర రెడ్డి, సంజీవరావు, ముస్లిం, మైనారిటీల అంతర్జాతీయ ప్రచారకుడు షఫీ వంటి ఎందరో క్రైస్తవ సంఘ పెద్దలు ఆసుపత్రికి చేరుకున్నారు. పోస్టుమార్టం చేయవద్దని, ప్రవీణ్ మృతదేహాన్ని తమకు అప్పగించాలని ఆయన కుటుంబికులు కోరినట్లు ప్రచారం జరిగింది. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ పోస్టుమార్టంను నిర్వహించడంతోపాటు, హోంమంత్రి సంఘటనా ప్రాంతానికి వచ్చి సంబంధిత నివేదికలో అంశాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తూ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు ఆసుపత్రి ఎదురుగా ఉన్న లాలాచెరువు రోడ్డును దిగ్బంధించారు. ఎస్‌పి డి.నరసింహకిషోర్, ఇతర పోలీసు అధికారులు ప్రత్యక్ష పర్యవేక్షణ చేశారు. రాజమహేంద్రవరం నగర ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాసు ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రవీణ్ మృతికి గల కారణాలపై పోలీసులు ప్రత్యేక విచారణ చేస్తున్నారని, పోస్టుమార్టంకు అంగీకరించాలని కోరారు. వేలాది మంది దళిత క్రైస్తవులు రెండు రోజులుగా ఆందోళన చేస్తుంటే ప్రభుత్వం నుంచి ఏమాత్రం స్పందన లేదంటూ ఆందోళనకారులు ఆయన ప్రసంగాన్ని అడ్డుకున్నారు. దీంతో ఆయన అక్కడ నుంచి వెనుతిరిగారు. ఆందోళనకారులతో పోలీసులు సంప్రదింపులు చేశారు. పోస్టుమార్టంను వీడియో రికార్డింగ్ నడుమ చేస్తామని, సంబంధిత నివేదికకు సంబంధించిన అంశాలను వెల్లడిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళనకారులు పోస్టుమార్టం చేసేందుకు అంగీకరించారు. పోస్టుమార్టంను వీడియో రికార్డింగ్ మధ్య కొందరు దళిత క్రైస్తవ పెద్దల సమక్షంలో సాయంత్రం నాలుగున్నర మధ్య పూర్తిచేశారు. పోస్టుమార్టం నివేదికలోని అంశాలను వెల్లడించాలని దళిత క్రైస్తవులు పట్టుబట్టారు. పోస్టుమార్టం అనంతరం ప్రవీణ్ పార్థివదేహాన్ని అంబులెన్స్‌లో ఎక్కించిన పోలీసులు ముందుగా ఇచ్చిన హామీని పక్కన పెట్టి పోస్టుమార్టం వివరాలను వెల్లడించకుండానే భారీ బందోబస్తు మధ్య అంబులెన్స్ చుట్టూ రోప్ పార్టీని ఏర్పాటు చేసి హైదరబాద్‌కు తరలించేందుకు సిద్ధపడ్డారు. దీంతో ఆందోళనకారులు అంబులెన్స్‌ను అడ్డుకునేందుకు బైఠాయించారు. దీంతో మరోసారి ఆసుపత్రి ఆవరణలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆఖరికి పోలీసులు బలవంతంగా ఆందోళనకారులను పక్కకు నెట్టుకుంటూ ఆసుపత్రి ప్రధాన ద్వారం వరకూ ముఖ్య నేతలను ముందుకు నెట్టుకుంటూ వచ్చారు. ప్రధాన ద్వారం వద్ద నుంచి అంబులెన్స్ బయటకు వెళ్లగానే ఆందోళనకారులు బయటకు రాకుండా పోలీసు వాహనాన్ని అడ్డుపెట్టారు. దీంతో ఆందోళకారులు ఆసుపత్రి ప్రహరీ గోడను దూకి బయటకు వచి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ పెద్దపెట్టున నినదించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పెద్దఎత్తున

రోడ్డుపై బైఠాయించిన ఆందోళనకారులు

నిలిచిపోయింది. దీంతో సిటిఆర్ఐ సెంటర్ నుంచి క్వారీ మార్కెట్ మీదుగా ట్రాఫిక్‌ను పోలీసులు మళ్లించారు. ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద ఆందోళన అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆందోళనకారులు జాతీయ రహదారిని దిగ్బంధనం చేసేందుకు ర్యాలీగా బయలుదేరారు. దీంతో పోలీసులు లాలాచెరువు వద్ద గల క్వారీ మార్కెట్ రోడ్డుకు వెళ్లే రహదారిలో బారికేడ్లు ఏర్పాటు చేసి ఆందోళనకారులను అడ్డుకున్నారు.

ప్రవీణ్ మరణంలో కుట్ర..?

క్రైస్తవ బోధకుడు ప్రవీణ్ మృతి వెనుక కుట్ర దాగివుందనే అభిప్రాయాలను పలువురు క్రైస్తవ పెద్దలు అనుమానాలు వ్యక్తం చేశారు. ప్రముఖ క్రైస్తవ బోధకుడు కెఎ.పాల్, విజయ భాస్కర్ రెడ్డి, ముస్లిం, మైనారిటీ అంతర్జాతీయ ప్రచారకుడు షఫీ వంటి వారు మీడియాతో మాట్లాడారు. సంఘటనా ప్రాంతంలో ప్రవీణ్ మృతదేహం ఉన్న తీరుపై వారు అనుమానాలు వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ కుట్ర అని, ఆయనను హత్య చేశారని వారు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

ప్రవీణ్ పగడాల మరణం బాధాకరం..

మండపేట: ప్రవీణ్ పగడాల మరణం బాధాకరమని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ సంజయ్ పేర్కొన్నారు. సంజయ్ విలేకరులతో మాటా ్లడుతూ పోలీసులు ఆయన మరణాన్ని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేయడం బాధాకరమన్నారు. ప్రవీణ్ మృతి నిజంగా హత్యే అని తేలినట్లయితే తక్షణమే స్పందించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పన్నులు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

పుర ప్రజలు పన్నులు సకాలంలో చెల్లించి, వడ్డీలో 50 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని గర పంచాయతీ కమిషనర్ పి.రవి వర్మ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పుర ప్రజల సౌకర్యార్థం పన్నులు సకాలంలో చెల్లించిన వారికి వడ్డీలో 50 శాతం రాయితీనిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.ఈ ఉత్తర్వులు ప్రకారం పట్టణ వాసులు తమ ఇంటి, ఖాళీ స్థలాల పన్నులను సకాలంలో అనగా మార్చి 31వ తేదీ లోపు పూర్తిగా చెల్లిస్తే, వారికి వడ్డీ లో 50 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. పన్ను చెల్లింపు దారులు పన్నులను దగ్గరలోని మీ సేవా కేంద్రాల్లో గానీ, వార్డు సచివాలయంలో గానీ లేదా నగర పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లలో పన్నులు చెల్లించి రాయితీని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పన్నులు చెల్లింపు దారుల సౌకర్యార్థం సెలవు దినాల్లో కూడా పన్నులు చెల్లించేందుకు కౌంటర్లు తెరిచి ఉంటాయన్నారు. అంతే కాకుండా చెల్లింపు దారులు ఇంటి వద్ద నుండే ఇఆర్‌పి. వెబ్ సైట్‌లో ఆన్ లైన్ లోనూ పన్నులు చెల్లించే వెసులుబాటు అందుబాటులో ఉందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బాధితులకు సూర్యప్రకాష్ పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలం సత్యవాడ గ్రామానికి చెందిన గ్రామస్తులు బుధవారం ఆటోలో ఉప్పలగుప్తం వెళుతున్నారు. ఇంజరం గ్రామం దగ్గర వీరి ఆటోను వ్యాన్ ఢీ కొంది. దీంతో ఆటోలో 10 మందికి గాయాలయ్యాయి. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ తరలించారు. మిగిలిన వారిని యానాం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే రామచంద్రపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్య ప్రకాష్, కె.గంగవరం మండలం కన్వీనర్ పి.శ్రీను వెళ్లి గాయపడిన వారిని పరామర్శించారు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బందిని కోరారు.

యుటిఎఫ్ మాజీ మండలాధ్యక్షుడు పట్టాభిరామయ్య మృతికి సంతాపం

ప్రజాశక్తి - ఆలమూరు

పట్టాభిరామయ్య(ఫైల్)

యుటిఎఫ్ మాజీ మండల అధ్యక్షులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, సీనియర్ నేత వుండమట్ల పట్టాభిరామయ్య (యుపి) నర్సిపూడిలో ఆయన నివాసంలో అనారోగ్యంతో బాధపడుతూ ఈ నెల 20న మృతి చెందారు. ఈ మేరకు బుధవారం యుటిఎఫ్ ఆలమూరు మండల శాఖకు సమాచారం తెలియడంతో వారు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.. దీనిపై యుటిఎఫ్ నేతలు వైవివి రమణ, అద్దరి శ్రీనివాసరావు మాట్లాడుతూ వుండమట్ల పట్టాభిరామయ్యను అందరూ 'యుపి' అని గౌరవంగా పిలిచే వారమన్నారు. అలాగే మరొక నేత ఎంపి ఉండేవారని, ఆయన పేరు ముసినూరి పట్టాభి అన్నారు. ఈ ఇరువురు నేతలు ఆలమూరు మండల యుటిఎఫ్ శాఖకు రెండు నేత్రాలు లాంటి వారన్నారు. వుండమట్ల పట్టాభిరామయ్య, ముసినూరి పట్టాభిరామారావు, గరగ వీరభద్రరావు, కాశీ, నామాల దయాల్ వీరంతా సమకాలికులని, వీరి అడుగు జాడల్లో నడిచిన యుటిఎఫ్ నాయకులు పాతూరి శ్రీనివాసరావు, బుద్ధ ప్రసాద్, కె.వీ.ఆర్.బాపూజీలుగా వివరించారు. వీరంతా ఆనాటి మన ఆలమూరు యుటిఎఫ్ ఉద్యమానికి మూల స్తంభాలాంటి వారన్నారు. భూస్వాముల యొక్క పెత్తనం నడిచే కాలంలో ఆలమూరులో పిఆర్‌టియు, యుటిఎఫ్ అనే రెండు సంఘాలు మాత్రమే ఉండేవన్నారు. ఇందులో మన యుటిఎఫ్ సంఘం ఎప్పుడు కూడా ఉద్యమ విధానంలోనే నడిపించి బలమైన పునాది వేశారన్నారు. ఆ నాటి విధానం వల్లే యుటిఎఫ్ సంఘం ఆలమూరు మండలంలో అగ్రగామిగా కొనసాగుతూ వచ్చిందన్నారు. పట్టాభిరామయ్యకు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు ఆలమూరు మండల శాఖ తెలిపింది.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు నిత్యావసరాలు

ప్రజాశక్తి - మామిడికుదురు

గోగన్నమఠంపల్లిపాలెంలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదానికి సర్వం కోల్పోయిన పట్టా ఆదియ్య, పట్టా సురేంద్ర కుటుంబాలకు జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశాల మేరకు రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ(ఢిల్లీ నారాయణ), రాజోలు, గన్నవరం నియోజకవర్గం రెడ్ క్రాస్ కార్యక్రమాల సమన్వయకర్త జంపన బుజ్జి రాజు చేతుల మీదుగా బుధవారం టార్పాలిన్, వంట సామగ్రి, రగ్గులు, బియ్యం, కూరగాయలు, చీరలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సహాయ కార్యదర్శి బోనం రాజు, రెడ్ క్రాస్ సభ్యులు ఎఎస్ఎన్.రాజు, భూపతిరాజు సత్తిబాబు రాజు, సాగి చిరంజీవి రాజు, సతీష్ రాజు, అల్లు సురేష్, విఆర్ఓ సూర్య వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

ప్రజాశక్తి - అమలాపురం

ప్రమాదాని గురై బాధితునికి మెరుగైన వైద్యసేవలు అందించాలి న జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ (ఢిల్లీ నారాయణ) వైద్యాధికారులను కోరారు. పట్టణం విద్యుత్ నగర్ చిక్కం కేశవ రావుకి ప్రమాదం జరిగి కొంతకాలంగా మంచానికి పరిమితమైయ్యాడు. బుధవారం ఆయనకు ఆర్థిక సాయం చేసేందుకు వెళ్లిన సత్యనారాయణ అతని పరిస్థితి చూసి డిఎంహెచ్ఓ, డిసి హెచ్ఎస్‌తో మాట్లాడారు. ఎటువంటి ఆధారం లేని ఈ కుటుంబాన్ని అమలాపురం ఏరియా ఆసుపత్రి నందు వైద్య సేవల నిమిత్తం జాయిన్ చేశారన్నారు. బాధితునికి మెరుగైన సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డాక్టర్ కె.కార్తీక్, అడిషనల్ డిఎంహెచ్ఓ భరత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రైతు కూలీ సంఘం ఆలిండియా సహాయ కార్యదర్శిగా గనిరాజు

ప్రజాశక్తి - రామచంద్రపురం

అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) ఆలిండియా జాయింట్ సెక్రెటరీగా యు.గనిరాజు ఎన్నికయ్యారు. మార్చి 21, 22, 23 తేదీల్లో మహారాష్ట్రలోని నాందేడ్ లో జరిగిన అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఎఐకెఎంఎస్) మూడవ జాతీయ మహాసభలో ఆలిండియా జాయింట్ సెక్రెటరీగా కామ్రేడ్ ఉంద్రు గనిరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుంచి గనిరాజు పిడిఎస్‌యు విద్యార్థి ఉద్యమంలో కొనసాగారు. పిడిఎస్‌యు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షునిగా, ప్రధాన కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షునిగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, జాతీయ నాయకులుగా పనిచేశారు. అనంతరం అఖిల భారత రైతు- కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నాందేడ్ లో జరిగిన ఎఐకెఎంఎస్ జాతీయ మహాసభలో ఆల్ ఇండియా జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, దున్నే వానికే భూమికోసం, వ్యవసాయక విప్లవ సాధన కోసం పీడిత ప్రజానీకం ఉద్యమించాలని ఈ సందర్భంగా గనిరాజు పిలుపునిచ్చారు.

కార్యకర్తలతో ఎంఎల్‌ఎ సమావేశం

ప్రజాశక్తి - రావులపాలెం

స్థానిక క్యాంపు కార్యాలయం వద్ద టిడిపి కార్యకర్తలతో ఎంఎల్‌ఎ బండారు సత్యానందరావు బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కార్యకర్తే అధినేత అనేది టిడిపి నినాదమని అన్నారు. ఈ నినాదాన్ని ఆచరణలో పెట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి బుధవారం పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో ఇన్‌చార్జిలు, ఎంఎల్‌ఎలు ప్రతి బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు నియోజకవర్గ ప్రజల నుంచి ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తామని తెలిపారు. మధ్యాహ్నం నుంచి నియోజకవర్గ స్థాయిలో కార్యకర్తల సమావేశం నిర్వహించి వారి సమస్యలను పరిష్కరించడంతో పాటు ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగురైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, కెవి.సత్యనారాయణ రెడ్డి, కరుటూరి నరసింహారావు, గుత్తుల పట్టాభి రామారావు, ముత్యాల బాబ్జీ, మైగాపుల గురవయ్య నాయుడు, అధికారి నాగు తదితరులు పాల్గొన్నారు.

468 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రజాశక్తి - కె.గంగవరం

కోట శేరిలంకలో బుధవారం పశువులకు మొత్తం 468 వ్యాధి నిరోధక టీకాలు వేశారు. 4 నుంచి 8 నెలల వయసు గల దూడలకు బసెల్లా వ్యాక్సిన్ వేశారు. వీటితో పాటుగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు పశువులకు వేశారు. కార్యక్రమంలో డిఎం హెచ్ఓ డాక్టర్ కె.వెంకట్రావు, కోటిపల్లి డాక్టర్ సంయుక్త లక్ష్మి, ఎహెచ్ఎలు, రైతులు పాల్గొన్నారు.

రూ.23.80 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి - రామచంద్రపురం

గత పదిహేను సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్న ద్రాక్షారామ మార్కెట్ సెంటర్ రోడ్డు రూ 28.80 లక్షలతో నిర్మించారు. ఎంజిఎన్ ఆర్ఇజిఎస్ నిధులు రూ.17.8 లక్షలు, మండల పరిషత్ నిధులు రూ.6 లక్షలతో కలిపి మొత్తం సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో పాటుగా డ్రెయినేజీలను నిర్మిస్తున్నామని గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ, కార్యదర్శి పెట్టా సత్యనారాయణ తెలిపారు ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఈ రోడ్డు నిర్మాణం పూర్తిగా ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, ఇంజరం గ్రామ కాపురస్తులు డోర్ నెం.6-69 కలిగిన అడ్రస్ **నాగేడి రాజు, S/o.**పెద్ద ఆంజనేయులు గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా యొక్క ఆస్థికి సంబంధించిన ది.17-03-2025 తారీఖున నాగేడి ధనరాజు కుమారుడు నాగేడి పెద్ద ఆంజనేయులు వారి వద్ద నుండి వ్రాయించి ఇచ్చిన సెటిల్‌మెంట్ దస్తావేజు నంబరుగా 1828/2025గా తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో నా పేరున అనగా నాగేడి ఇరుమల్లు, నాగేడి రాజు, S/o.పెద్ద ఆంజనేయులు పేరు మీదుగా రిజిష్టర్ కాబడింది.

ఈ సెటిల్‌మెంట్ దస్తావేజుకు లింక్ డాక్యుమెంట్ అయిన డాక్యుమెంట్ నెం.4507/2009గా సెటిల్‌మెంట్ దస్తావేజుకు 03-06-2009 నాటి ... ఈ సదరు డాక్యుమెంట్ అనగా డాక్యుమెంట్ నెం.4507/2009 ... నెంబరు 1828/2025 లింకు డాక్యుమెంట్ అయి ఉన్నది.

విషయం ఏమనగా కోరంగి ... డాక్యుమెంట్స్ VERITAS FINANCE LIMITED, ... అప్పు తీసుకొనుచున్నారు. డాక్యుమెంట్ ... కాపీని ఆ బ్రాంచ్‌కి హామీగా అందజేయు...

కావున యావన్మందికి ... ఎవరికైనా దొరికిన యడల నా క్లయింట్‌కి ...

ఆ దస్తావేజు ఎవరికైనా ... విరుద్ధం అగును. అట్టి వారిపై చట్టపరమైన ...

సిద్ధాంతపు తిరుపతి రావు, అడ్వకేట్-నోటరీ

డోర్ నెం.5-81, వల్లూరు/ఉండూరు, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

బహిరంగ ప్రకటన

కాకినాడ జిల్లా, తాళ్ళరేవు మండలం, తాళ్ళరేవు గ్రామ కాపురస్తులు డోర్ నెం.3-110 కలిగిన అడ్రస్ **కొప్పాడి రవితేజ, S/o.**నాగేశ్వరరావు గారు యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

నా యొక్క ఆస్థికి సంబంధించిన ది.29-05-2023 తారీఖున కొప్పాడి నాగేశ్వరరావు గారి భార్య అయిన కొప్పాడి వీరవేణి వారి వద్ద నుండి ... నంబరుగా 3440/2023గా తాళ్ళరేవు సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ... గారి భార్య కొప్పాడి వీరవేణి పేరు మీదుగా ...

ఈ సెటిల్‌మెంట్ దస్తావేజుకు లింక్ డాక్యుమెంట్ అయిన డాక్యుమెంట్ నెం.138/1984గా సెటిల్‌మెంట్ దస్తావేజుకు 30-01-1984 ... నెం.3440 లింక్ డాక్యుమెంట్ అయి ఉన్నది.

విషయం ఏమనగా కోరంగి ... డాక్యుమెంట్స్ VERITAS FINANCE PRIVATE LIMITED, ... పెట్టి డబ్బు అప్పు తీసుకొనుచున్నారు. ... సర్టిఫైడ్ కాపీని ఆ బ్రాంచ్‌కి హామీగా ...

కావున యావన్మందికి ... ఎవరికైనా దొరికిన యడల నా క్లయింట్‌కి ...

ఆ దస్తావేజు ఎవరికైనా ... విరుద్ధం అగును. అట్టి వారిపై చట్టపరమైన ...

సిద్ధాంతపు తిరుపతి రావు, అడ్వకేట్-నోటరీ

డోర్ నెం.5-81, వల్లూరు/ఉండూరు, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ భీమవరం 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No. 87/2024

కనపాల కర్నేలు ...వాది

మామిడిపల్లి రాజశేఖర్ ...ప్రతివాది

ప్రతివాది:- మామిడిపల్లి రాజశేఖర్,
S/o. వీరాస్వామి, డోర్ నెం. 5-156,
హరిజన కాలనీ, రామాలయం వద్ద,
యర్నగూడెం విలేజ్, దేవరపల్లి మండలం, తూ।।గో।।జిల్లా.

వాది తరపున దాఖలు చేసిన పత్రికా ప్రకటన
(U/o 5 రూల్ 20 CPC ప్రకారం)

పై నంబరు దావాలో రెస్పాండెంటు/ప్రతివాదికి శ్రీ కోర్టువారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపినా తీసుకోనందున పత్రికా ప్రకటన ద్వారా సబ్‌స్ట్యూట్ సర్వీసు నిమిత్తం కోర్టు వారు ఉత్తర్వులు జారీచేసినారు. కావున మీరు **ది. 30-06-2025వ తేది ఉదయం 10-30 ని।।లకు** పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై దావా నందు సమాధానం తెలుపవలెను. లేని యడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురని యిందుమూలముగా తెలియజేయడమైనది.

అడబాల శ్రీనివాసరావు

భీమవరం | అడ్వకేట్
తేది:26-03-2025 | భీమవరం
సెల్: 94411 69939

MUNICIPAL CORPORATION, RAJAMAHENDRAVARAM

Engineering Section : e-Procurement Short Tender Notice

NIT No. 289 and 291/MCR/General/2024-25 **Dt: 24-03-2025**

Online tenders are invited from the eligible contractors on e-procurement for 02 works for with an Estimated Contract Value of **Rs. 18,38,181/-**

1. Tenders can be down loaded. The tender schedules for the above works will be available from 24-03-2025 at 9.00 P.M on wards. 2. Last date of time of receipt of tenders on or before dt. 01-04-2025 upto 2.00 PM.

3. Further details can be seen at 'e'-procurement website www.apeprocurement.gov.in & https://tender.apeprocurement.gov.in

Sd/- KETAN GARG, I.A.S.,
COMMISSIONER
Municipal Corporation, Rajamahendravaram

గ్రామపంచాయతీ కార్యాలయం, చిట్యాల
గోపాలపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

ఓ.క. నెం. /2025 తేదీ.26-03-2025

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, చిట్యాల గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు టెండర్లు పిలువబడుచున్నవి. ది. 29-03-2025 వరకు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు ఉదయం 10.30 ని।।లకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, లేక అధికారుల సమక్షంలో గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్టు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రజారోగ్య పారిశుద్ధ్య నిర్వహణ - 3	రూ. 100/- (1కి)
2	రక్షిత మంచినీటి పథకముల నిర్వహణ - 1	రూ. 100/- (1కి)
3	వీధి దీపములు రిపేరు చేయుటకు - 1	రూ. 100/- (1కి)
4	బుక్స్ & స్టేషనరీ సామానుల సరఫరా - 1	రూ. 200/-
5	విద్యుత్ విడి పరికరములు కలెక్టర్ అప్రూవల్ అథరైజ్డ్ డీలర్లు మాత్రమే - 1	రూ. 200/-
6	పి.హెచ్. సామానుల సప్లయి - 1	రూ. 200/-

పై అంశములు కాలపరిమితి 2025-2026 అనగా 01-04-2025 నుండి 31-03-2026 వరకు

సం/- **నూతంగి సరోజిని,** సర్పంచ్, గ్రామపంచాయతీ, చిట్యాల, గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

సం/- **అత్తిలి వెంకట్రావు,** పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, చిట్యాల, గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, చెరుకుమిల్లి
గోపాలపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

ఓ.క. నెం. /2025 తేదీ.26-03-2025

తూర్పుగోదావరి జిల్లా, గోపాలపురం మండలం, చెరుకుమిల్లి గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు టెండర్లు పిలువబడుచున్నవి. ది. 29-03-2025 వరకు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు ఉదయం 10.30 ని।।లకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, లేక అధికారుల సమక్షంలో గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్టు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రజారోగ్య పారిశుద్ధ్య నిర్వహణ - 1	రూ. 100/- (1కి)
2	రక్షిత మంచినీటి పథకముల నిర్వహణ - 1	రూ. 100/- (1కి)
3	వీధి దీపములు రిపేరు / ప్లంబింగ్ నిర్వహణ - 1	రూ. 100/- (1కి)
4	బుక్స్ & స్టేషనరీ సామానుల సరఫరా - 1	రూ. 200/-
5	విద్యుత్ విడి పరికరములు కలెక్టర్ అప్రూవల్ అథరైజ్డ్ డీలర్లు మాత్రమే - 1	రూ. 200/-
6	పి.హెచ్. సామానుల సప్లయి - 1	రూ. 200/-

పై అంశములు కాలపరిమితి 2025-2026 అనగా 01-04-2025 నుండి 31-03-2026 వరకు

సం/- **ముక్కపాటి వరలక్ష్మి,** సర్పంచ్, గ్రామపంచాయతీ, చెరుకుమిల్లి, గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

సం/- **మొయ్యేటి రాజేష్,** పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ, చెరుకుమిల్లి, గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

O.S. No. 74/2024

Between:
1. Allu Ramalakshmi
2. Poluparti Venkata Lakshmi
...*Plaintiffs*

AND

Anivireddy Venkata RAmana & 6 Others
...*Defendants*

D-4: Boddu Devi, W/o. (late) Boddu Govindhu, Hindu, aged 36 years, resident of Pithapuram, Kakinada District, A.P.
...*4th Defendant*

పై నెంబరు దావాలో 4వ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 01-4-2025 సం।।రం తేదీ ఉదయం 10.30 ని।।లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి | పి. నందకిషోర్
15-3-2025 | అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు : కాకినాడ

I.A.No.115/2024 in O.S.No.432/2021

Between:
కొండెపూడి రమాదేవి ...పిటీషనర్ / ప్లయింటిఫ్
మరియు
శ్రీమతి గోగినేని స్వరూపరాణి, వగైరాలు ...రెస్పాండెంట్స్ / డిఫెండెంట్లు

R_1 : **శ్రీమతి గోగినేని స్వరూపరాణి,** W/o. రామకృష్ణ, గృహిణి, డోర్.నెం. 2-17E-2, వెంకటనగర్, కాకినాడ.

పై నెంబరు **I.A.No. 115/2024** సవరణ పిటీషన్ లో శ్రీ కోర్టు వారి నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ పిటీషన్ **ది. 16-04-2025 సం।। తేదీన** వాయిదా అయ్యియున్నది. కావున పైన తెలిపిన కోర్టులో మీరు హాజరు అయ్యి ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై పిటీషన్ తమ పరోక్షమున తీర్మానము వెలువడెదనని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

|| By Court Order ||

కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, అవసరాల వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

I.A.No.511/2024, I.A.No.174/2021, O.S.No. 554/2021

Between :
మదికి రాజేశ్వరి దయాల్ ...పిటీషనరు
మరియు
1) మాచారి శ్రీనివాస్
2) మాచారి నాగమణి ...రెస్పాండెంట్స్
To రెస్పాండెంట్స్:-
R1 : పద్మిరెడ్డి(మాచారి) వల్లి సత్య లక్ష్మి, W/o.వరంగల్ కృష్ణ, డో.నెం.65-3-1/2, GPT రోడ్డు,మెహర్ నగర్, కాకినాడ-4.
R2 : శ్రీమాచారి(మాచారి) నాగమణి, C/o. వర్రిపర్తి మాచారి వల్లి సర్ణలక్ష్మి, డో.నెం. 65-3-1/2, GPT రోడ్డు, మెహర్ నగర్, కాకినాడ-4.

పై నెంబరు దావాలో మరియు పిటీషనులో 1వ మరియు 2వ రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 9-04-2025 తేదీ ఉదయం 10-30 ని।।లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

అద్దేపల్లి మురళీధర్, పిటీషనర్ తరపు అడ్వకేట్
కాకినాడ. 25-03-2025 సెల్: **98491 70270**

మహారాజశ్రీ కాకినాడ 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో

I.A.No.497/2024, O.S.No. 554/2021

Between :
మదికి రాజేశ్వరి దయాల్ ...పిటీషనరు
మరియు
1) మాచారి శ్రీనివాస్
2) మాచారి నాగమణి ...రెస్పాండెంట్స్
To రెస్పాండెంట్స్:-
R1 : పద్మిరెడ్డి(మాచారి) వల్లి సత్యలక్ష్మి, W/o.వరంగల్ కృష్ణ, డో.నెం.65-3-1/2, GPT రోడ్డు, మెహర్ నగర్, కాకినాడ-4.
R2 : శ్రీమాచారి(మాచారి) నాగమణి, C/o. వర్రిపర్తి మాచారి వల్లి సర్ణలక్ష్మి, డో.నెం. 65-3-1/2, GPT రోడ్డు, మెహర్ నగర్, కాకినాడ-4.

పై నెంబరు దావాలో మరియు పిటీషనులో 1వ మరియు 2వ రెస్పాండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 9-04-2025 తేదీ ఉదయం 10-30 ని।।లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

అద్దేపల్లి మురళీధర్, పిటీషనర్ తరపు అడ్వకేట్
కాకినాడ. 25-03-2025 సెల్: **98491 70270**